# BSCI ప్రవర్తనా నియమావళి

BSCI An initiative of the Foreign Trade Association (FTA)

Business Social Compliance Initiative

**మా సంస్థ మరియు దాని సరఫరాదారులు BSCI ప్రవర్తనా నియమావళి ఏర్పరచిన ఈ క్రింది కార్మిక సూత్రాలను గౌరవించడానికి అంగీకరిస్తున్నాయి.**

## BSCI సూత్రాలు

### సంఘం ఏర్పరచుకోవడానికి స్వతంత్రత మరియు ఉమ్మడిగా బేరమాడడానికి గల హక్కులు

మా సంస్థ యూనియన్లు లేదా ఇతర రకాల కార్మిక సంఘాలను ఏర్పాటు చేసుకోవడానికి మరియు ఉమ్మడిగా బేరమాడడానికి కార్మికులకు ఉండే హక్కును గౌరవిస్తుంది.

### వివక్ష ఉండదు

మా సంస్థ కార్మికులందరికీ సమానమైన అవకాశాలు ఇస్తుంది మరియు వారికి వ్యతిరేకంగా వివక్షను చూపించదు.

### న్యాయమైన వేతనం

న్యాయమైన వేతనం పొందడానికి కార్మికులకు గల హక్కును మా సంస్థ గౌరవిస్తుంది.

### సముచితమైన పని వేళలు

మా సంస్థ పని వేళల విషయంలో చట్టాన్ని పాటిస్తుంది.

### వృత్తిపరమైన ఆరోగ్యము మరియు భద్రత

మా సంస్థ ప్రమాదవకాశాన్ని ముందే అంచనా వేసి, దానిని నిర్మూలించడం లేదా తగ్గించడం కొరకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టి పని ప్రదేశములో ఆరోగ్యవంతమైన మరియు సురక్షితమైన వాతావరణము ఉండునట్లుగా నిశ్చితపరుస్తుంది.

### బాల కార్మికులు ఉండరు

చట్టరీత్యా ఉండవలసిన కనీస వయస్సు కంటే తక్కువ వయసుగా ఉన్న ఏ కార్మికుడిని మా సంస్థ పనిలోకి తీసుకోదు.

### యువ కార్మికులకు ప్రత్యేక రక్షణ

ఇంకా వయోజనులు కాని కార్మికులు ఎవరికైనా మా సంస్థ ప్రత్యేక రక్షణ ఇస్తుంది.

### ఉద్యోగాలలో అభద్రత ఉండదు

చట్ట ప్రకారంగా దస్తావేజు చేసిన ఒప్పందాల ఆధారంగా మా సంస్థ కార్మికులను పనిలోకి తీసుకుంటుంది.

### వెట్టి చాకిరి ఉండదు

బలవంతపు చాకిరిలో ఏ రకం కానీ, మోసం చేసి తరలించుకు వచ్చిన వారిని లేదా స్వేచ్ఛగా రాని వారిని మా సంస్థ పనిలో పెట్టుకోదు.

### పర్యావరణ రక్షణ

పర్యావరణం క్షీణించకుండా ఉండడానికి మా సంస్థ అవసరమైన చర్యలను చేపడుతుంది.

### నైతికమైన వ్యాపార ప్రవర్తన

అవినీతి, దోపిడి, నిధుల దుర్వినియోగం లేదా లంచగొండితనము యొక్క ఏ చర్యలను మా సంస్థ సహించదు.

## BSCI విధానం

### నియమావళిను అనుసరించడం

చట్టము మరియు BSCI నియమావళి ప్రకారం ఖచ్చితంగా పాటించివలసిన కార్మికుల హక్కులను రక్షించడానికి మా సంస్థ కట్టుబడి ఉంది.

### సప్లై చెయిన్ మేనేజ్‌మెంట్ మరియు కాస్కేడ్ ప్రభావం

మా సంస్థ ఇతర వ్యాపార భాగస్వాములను ప్రభావితం చేయడానికి BSCI సూత్రాలను ఉపయోగిస్తుంది.

### కార్మికుల ప్రమేయం మరియు వారి రక్షణ

కార్మికులు తమ హక్కులు మరియు బాధ్యతలను తెలిసుకుని ఉండేలా మా సంస్థ చూసుకుంటుంది.

### ఫిర్యాదుల పరిష్కరణ ప్రక్రియ

ఉద్యోగస్తుల నుండి ఫిర్యాదులను మరియు సూచనలను సేకరించే ఒక విధానాన్ని మా సంస్థ అందిస్తుంది.

www.bsci-intl.org